RNI NO:APTEL /2023/90201

# రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

సంపుటి : 02 | సంచిక : 338 | 29 గురువారం అక్టోబరు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు
గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు
నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు
మండలాల వారిగా విలేఖరులు కావవలెను
ఆసక్తి గలవారు సంప్రదించగలరు.
9030343195
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

## తుపాను ప్రభావిత గ్రామాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయాలి: పవన్ కళ్యాణ్

### తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల పునరుద్ధరణకు ప్రాధాన్యం



**విజయవాడ, రాజధాని వాయిస్** అర్నబ్ తుపాను ప్రభావిత గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో తుపాను ప్రభావం, సహాయక చర్యల పురోగతిని ఆయన పరిశీలించారు.రాష్ట్రవ్యాప్తంగా 75 మండలాల్లోని 852 గ్రామ పంచాయతీలు తుపాను ప్రభావానికి గురైనట్లు అధికారులు తెలిపారు. గ్రామీణ రహదారులపై 776 చెట్లు నేలకొరగగా, ఇప్పటివరకు 721 చెట్లను తొలగించినట్లు వివరించారు. మిగిలిన చెట్లను కూడా త్వరగా తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని పవన్ కళ్యాణ్ సూచించారు.నీటి ప్రవాహానికి అడ్డంకులుగా ఉన్న 577 డ్రెయిన్లలో 528 చోట్ల సమస్యలను పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన డ్రెయిన్లను కూడా శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగించి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 15,686 మంది పారిశుద్ధ్య సిబ్బంది విధుల్లో ఉన్నట్లు అధికారులు వివరించారు. దెబ్బతిన్న వీధి దీపాలను పునరుద్ధరించడంతోపాటు, పంపుసెట్లు, పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు.పునరుద్ధరణ పనుల కోసం 4,325 అత్యవసర పరికరాలు, వాహనాలు, ఇతర వనరులను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తుపాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం: సీఎం



**అమరావతి, రాజధాని వాయిస్** : అర్నబ్ తుపానుతో పంట, ఆస్తి నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సచివాల యంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు.“అర్నబ్ తుపానుపై మూడు రోజులుగా నిరంతర సమీక్షలు చేశాం. తీవ్రత గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాం. పరిస్థితులకు అనుగుణం గా అధికారులను సన్నద్ధం చేశాం. ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇస్తూ పనిచేశాం. సేఫ్, సెక్యూరిటీ, రిహాబిలిటేషన్ అనుసరిస్తూ ముందుకెళ్లాం” అని చెప్పారు. “గతంలో తుపానుల వల్ల చాలామంది చనిపోయేవారు. కానీ ఈ తుపాను ప్రభావంతో ఐదుగురే చనిపోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మంగళవారం రాత్రి 11.15 గంటలకు అర్నబ్ తుపాను తీరాన్ని తాకింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి పక్క రాష్ట్రాలకు వెళ్లింది. దీని ప్రభావంతో ఇంకా కొన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వాతావరణం అనుకూలించక సహాయక చర్యలు ఆలస్యమవుతున్నాయి. ఆ రెండు జిల్లాలు తప్ప అన్ని జిల్లాల్లో సాయంత్రానికి విద్యుత్తు పునరుద్ధరిస్తాం. గురువారం సాయంత్రం వరకు శ్రీకాకుళం, అల్లూరి, మన్యం, అనకాపల్లి జిల్లాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి” అని సీఎం సూచించారు.

**మృతుల కుటుంబాలకు రూ.5లక్షల సాయం..**

“తుపాను మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం. శిబిరాల్లోని బాధితులకు రూ.1000 చొప్పున రూ.మూడు వేల వరకు సాయం చేస్తాం. కిరాణా దుకాణాలు, రెస్టరంట్లు దెబ్బ తింటే రూ.25 వేలు, రూ.40 లక్షల లోపు టర్నోవర్ ఉన్న ఎంఎస్‌ఎంఈలకు రూ.50 వేలు, రూ.40 లక్షల నుంచి రూ.కోటిన్నర లోపు టర్నోవర్ ఉన్న వాటికి రూ.లక్ష, రూ.కోటిన్నరకు పైగా టర్నోవర్ ఉన్న ఎంఎస్‌ఎంఈలకు రూ.1.5 లక్షల సాయం అందిస్తాం. ద్విచక్ర వాహనం దెబ్బతింటే రూ.3 వేలు, త్రిచక్ర వాహనానికి రూ.10 వేల సాయం, దెబ్బతిన్న ఫిషింగ్ బోట్లకు రూ.9 వేలు, వలల మరమ్మతులకు రూ.5 వేలు, వలలు ఉన్న ఫిషింగ్ బోటు దెబ్బతింటే రూ.25 వేల సాయం చేస్తాం” అని చంద్రబాబు తెలిపారు.

## పులివెందుల ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ సవాళ్లు: మంత్రి సత్యకుమార్



**అమరావతి, రాజధాని వాయిస్** :స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున పులివెందులలోనే ఉంటా, ఎవరొస్తారో రండి చూస్తానంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కడప జిల్లాలో, ముఖ్యంగా పులివెందులలో నామినేషన్ల ప్రక్రియ ముగిసేనాటికి పార్టీ ఎదుర్కొన్న పరాభవాన్ని జీర్ణించుకోలేక, పోలింగ్ నాడు హింసను రెచ్చగొట్టడానికే జగన్ ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.“నామినేషన్ల ప్రక్రియ ముగిసే నాటికి కడపలో సీన్ రివర్స్ అయి తాను, తన పార్టీ ‘పడక’ ఎక్కడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే పోలింగ్ నాడు హింసను రెచ్చగొట్టే దురుద్దేశం ఆయన వ్యాఖ్యలతో స్పష్టమైంది” అని విమర్శించారు. దశాబ్దాలుగా తన కుటుంబం అనుసరించిన హింసా రాజకీయాలనే జగన్ కొనసాగించాలనుకుంటున్నారని, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.“నామినేషన్ల సమయంలో ప్యాలెస్‌కు పరిమితమై, విత్ డ్రాయల్స్ సమయంలో ముఖం చాటేసి, అన్నీ అయిపోయిన తర్వాత ఇప్పుడు చొక్కా మడతపెట్టడంలో ఆంతర్యం ఏమిటి?” అని సత్యకుమార్ నిలదీశారు. ఎన్నికలను వాయిదా వేయించడానికి జగన్ చేసిన ప్రయత్నాలను సుప్రీంకోర్టు అడ్డుకుందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జగన్ తనను తాను సంస్కరించుకుని, ప్రజాస్వామ్యవాదిగా మారే ప్రయత్నం చేయాలని హితవు పలికారు.

## ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తేదీల్లో మార్పు

- నవంబర్ 3 నుంచి 5వ తేదీకి పోలింగ్ మార్పు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు
- ఎన్నికల షెడ్యూల్‌ను సవరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- కొత్త తేదీలకు అనుగుణంగా ఏర్పాట్లు




**అమరావతి, రాజధాని వాయిస్** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తేదీ మారుస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 3న నిర్వహించాల్సిన పోలింగ్ 5వ తేదీకి, ఓట్ల లెక్కింపు 5 నుంచి 7వ తేదీకి వాయిదా వేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం ప్రకటన విడుదల చేసింది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ఈ నెల 28 నుంచి వచ్చే నెల 1వ తేదీకి, ఓట్ల లెక్కింపు 30 నుంచి 3కు ఎన్నికల సంఘం ఇటీవల వాయిదా వేసిన విషయం తెలిసిందే. ముందు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 3వ తేదీన పరిషత్ పోలింగ్ ఉన్నందున.. ఎన్నికల నిర్వహణ పరంగా తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పరిషత్ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలు వాయిదా వేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. స్థానిక ఎన్నికలపై ముందుకెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌కు మోదీ ‘బ్యాలెట్’ చురక!



నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పేలవ ప్రదర్శనపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. “ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక.. ఈ నాలుగు పెద్ద రాష్ట్రాల్లోని 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ పత్రాలతోనే పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. మరి కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలిచిందో తెలుసా?” అంటూ ‘ఎక్స్’ వేదికగా చురకలంటించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు ఉపయోగించాలంటూ కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.**కర్ణాటకలో అధికార పార్టీకి షాక్**

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఆరు ఉపాధ్యాయ, అయిదు పట్టభద్రుల, బిహార్‌లో నాలుగు ఉపాధ్యాయ, నాలుగు పట్టభద్రుల, కర్ణాటకలో రెండు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల, మహారాష్ట్రలో రెండు ఉపాధ్యాయ, మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ నెల 23న ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ఫలితాల్లో కర్ణాటకలో అధికార పార్టీ కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నాలుగు స్థానాల్లోనూ ఓడిపోయింది. భాజపా మూడు స్థానాలను నిలబెట్టుకోగా, జేడీఎస్ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది.ఉత్తర్‌ప్రదేశ్‌లో ఇప్పటివరకు భాజపా ఆరు, సమాజ్‌వాదీ పార్టీ మూడు స్థానాల్లో గెలుపొందాయి. మరో రెండు చోట్ల ఫలితం తేలాల్సి ఉంది. బిహార్‌లో భాజపా మూడు, జేడీయూ, ఆర్జేడీ, జన్‌సురాజ్ పార్టీ ఒక్కో సీటును గెలుచుకున్నాయి. స్వతంత్రులు రెండు చోట్ల విజయం సాధించారు. మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని అధికార మహాయుతి మూడు స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) రెండు స్థానాల్లో ముందంజలో ఉంది. ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తిస్థాయి ఫలితాలు వెలువడాల్సి ఉంది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రభుత్వానికి జగన్ కీలక సూచనలు

**తాడేపల్లి , రాజధాని వాయిస్** : ఆర్నాబ్ తుపాను ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు, ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రాణనష్టాన్ని నివారించ డానికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని జగన్ సూచించారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి ఆహారం, తాగునీరు, మందులతో పాటు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలవాలని, వారికి పెండింగ్‌లో ఉన్న ఇన్పుట్ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వైఎస్సార్సీపీ శ్రేణులు తక్షణమే సహాయక, పునరావాస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని జగన్ పిలుపునిచ్చారు. మరోవైపు, ఆర్నాబ్ తుపాను గంటకు 135 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులతో తీరం దాటింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల చెట్లు,



విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో అనేక ప్రాంతా ల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావంతో 100కు పైగా రైళ్లు రద్దు కాగా, భోగాపురం విమానాశ్రయా నికి చెందిన 28 సర్వీసులతో పాటు, గన్నవరం విమానాశ్రయం నుంచి నడవాల్సిన అన్ని విమానాలను రద్దు చేశారు.

## పెట్టుబడులకు ఏపీలో అపార అవకాశాలు

**అమరావతి, రాజధాని వాయిస్** :కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా ఉందని ఉత్తర అమెరికాలోని ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ లైజన్ సతీష్ మండువ పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ప్రవాసాం ధ్రుల్ని ఆయన కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో విధానంలో అనుమతులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీల గురించి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉత్తర అమెరికా ప్రిన్సిపల్ లైజన్‌గా నియమితులైన సతీష్‌ను డాలస్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఆయన ప్రసంగించారు.“భోగాపురం అంతర్జాతీయ విమానాశ్ర యం, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే అవకాశాల్ని పెంచుతున్నాయి. వీటిపై మీ పరిధిలో విస్తృత ప్రచారం చేయండి. టెక్నాలజీ, ఇంధనం, తయారీ, విద్య, వైద్య రంగాల్లో అమెరికా సంస్థలతో



భాగస్వామ్యం పెంచడమే మా లక్ష్యం” అని వెల్లడించారు. అనిల్ పాటిబండ్ల, కిషోర్ నక్కా, కృష్ణకుమార్, నీలిమ గోనుగుంట్ల, సతీష్ నన్నపనేని తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యం

- ఎస్.రాయవరం, కోటవురట్లలో హోంమంత్రి అనిత పర్యటన
- పునరావాస కేంద్రాల్లో వసతుల పరిశీలన
- వరాహ నదిలో నీటి ప్రవాహంపై సమీక్ష
- సహాయక చర్యలు నిరంతరం కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు



**పాయకరావుపేట, రాజధాని వాయిస్ :** అర్నాబ్ తుఫాను ప్రభావం నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాల్లో హోంమంత్రి అనిత పర్యటించారు. తుఫాను కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. పునరావాస కేంద్రాల్లో కల్పించిన వసతులను పరిశీలించి అక్కడ ఆశ్రయం పొందుతున్న ప్రజలతో మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, వారికి అవసర మైన సదుపాయాలు అందుతున్నాయా లేదా అనే విషయాలను ఆరా తీశారు. ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న కుటుంబాలకు అవసరమైన వసతులు అందుబాటులో ఉండాలని హోంమంత్రి అనిత అధికారులకు సూచించారు. తాగునీరు, ఆహారం, పారిశుధ్యం, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపా యాల విషయంలో నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధు లు, మహిళలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి అవసరమైన సహాయం అందేలా చూడాలని తెలిపారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.పర్యటనలో భాగంగా వరాహ నదిలో నీటి ప్రవాహ పరిస్థితులను కూడా హోంమంత్రి పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో నదిలో నీటి మట్టం, ప్రవాహ ఉధృతిపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. నీటి ప్రవాహం పెరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. నదులు, వాగులు, వంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా అవసరమైన హెచ్చరికలు జారీ చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో రాకపోకలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తుఫాను పరిస్థితుల కారణంగా ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని హోంమంత్రి స్పష్టం చేశారు. రహదారులు దెబ్బతినడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వరద నీరు చేరడం వంటి సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించాలని ఆదేశించారు. అవసరమైన చోట సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ప్రతి ఒక్కరి భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక సిబ్బందిని సంప్రదించాలని కోరారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు పునరావాస కేంద్రాల నిర్వహణ, నదులలో నీటి ప్రవాహ పర్యవేక్షణ, ప్రజలకు అవసరమైన సహాయం అందించడం వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

# తుఫాను ప్రభావం.. అంతర్వేది తీరానికి భారీ నౌక

**అంతర్వేది, రాజధాని వాయిస్ :** అర్నబ్ తుఫాను ప్రభావంతో సముద్రంలో ప్రయాణిస్తున్న భారీ సరకు రవాణా నౌక దారి తప్పి ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్వేది సముద్ర తీరానికి చేరుకుంది. విశాఖపట్నం నుంచి సింగపూర్‌కు సల్ఫర్ సరుకుతో బయలుదేరిన ఈ నౌక ప్రయాణ సమయంలో ఇంజిన్ వైఫల్యానికి గురైనట్లు సమాచా రం. దీనికి తోడు సముద్రంలో అలలు తీవ్రంగా ఎగసిపడటంతో నౌక నిర్దేశిత మార్గం నుంచి పక్కకు మళ్లినట్లు తెలుస్తోంది. చివరకు అంతర్వేది తీరంలోని ఇసుక దిబ్బల్లో చిక్కుకుపోవడంతో స్థానికంగా కలకలం నెలకొంది. భారీ నౌక తీరానికి చేరడంతో సముద్ర తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఆసక్తిగా గమనిస్తున్నారు. సముద్రంలో తుఫాను ప్రభావం కారణంగా అలల ఉధృతి పెరిగి నౌక ప్రయాణానికి ఆటంకం ఏర్పడినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడిస్తోంది. ఇంజిన్ పనిచేయక పోవడం వల్ల నౌకను నియంత్రించడం కష్టమై ఉండవచ్చని భావిస్తున్నారు. సముద్రం లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉన్న సమయంలో భారీ నౌకలు దిశను నియంత్రించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలో సల్ఫర్ సరుకుతో ప్రయాణిస్తున్న నౌక తీరానికి చేరి ఇసుకలో కూరుకుపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే నౌకలోని సిబ్బంది పరిస్థితి, ఇంజిన్ వైఫల్యానికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారిక వివరాలు వెల్లడికావాల్సి ఉంది .నౌక తీరానికి చేరిన విషయం తెలిసిన వెంటనే పోర్టు అధికారులు, సముద్ర భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. నౌక ఉన్న ప్రదేశానికి చేరుకుని దాని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. నౌకకు జరిగిన నష్టం, సముద్ర అలల ప్రభావం, దానిని సురక్షితం గా బయటకు తీసుకురావడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. నౌకలోని సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవడం, నౌకను సురక్షితంగా నిర్వహించడం అధికారుల ముందున్న తక్షణ ప్రాధాన్యాలుగా ఉన్నాయి. పరిస్థితిని అంచనా వేసిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.నౌకలో సల్ఫర్ సరుకు ఉండటంతో పర్యావరణ భద్రతపైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. నౌక నుంచి సరుకు బయటకు పడటం, ఇంధనం లేదా ఇతర పదార్థాలు సముద్రంలో కలవడం వంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. తీర ప్రాంతంలో నివసించే ప్రజలు, మత్స్యకారులు అధికారుల సూచనలను పాటించాలని, నౌకకు దగ్గరగా వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సముద్రంలో పరిస్థితులు అనుకూలించే వరకు నౌకను తరలించే చర్యలు చేపట్టడం సవాలుగా మారే అవకాశం ఉంది. నౌకలోని సరుకు, పర్యావరణానికి సంబంధించిన ప్రమాదాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సి ఉంది.అంతర్వేది తీరంలో భారీ కార్గో నౌక చిక్కుకుపోవ డం తుఫాను సమయంలో సముద్ర ప్రయాణాల్లో ఎదురయ్యే ప్రమాదాలను మరోసారి గుర్తుచేస్తోంది. నౌకను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అవసరమైన సాంకేతిక సహాయం, సముద్ర పరిస్థితుల పరిశీలన, సంబంధిత శాఖల సమన్వయం కీలకంగా మారనున్నాయి. పోర్టు అధికారులు, సముద్ర భద్రతా సిబ్బంది నౌక పరిస్థితిని పర్యవేక్షిస్తూ తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారు. నౌకలోని సిబ్బంది భద్రత, సరుకు రక్షణ, సముద్ర పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అధికారులు చేపట్టే చర్యలపై ప్రస్తుతం ఆసక్తి నెలకొంది.

# కూతురు వివాహానికి మంత్రి సీతక్కకు షర్మిల ఆహ్వానం



**హైదరాబాద్, రాజధాని వాయిస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన కుమార్తె వివాహ మహోత్సవానికి తెలంగాణ మంత్రి సీతక్కను ఆహ్వానించారు. ఈ మేరకు షర్మిల తన భర్తతో కలిసి ప్రజాభవన్‌లో సీతక్కను కలిశారు. కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఆమెకు అందజేసి వేడుకకు హాజరుకావాలని కోరారు. తన నివాసానికి వచ్చిన షర్మిల దంపతులను సీతక్క శాలువా కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఇరువురి మధ్య జరిగిన ఈ భేటీ కుటుంబ ఆహ్వానంతో పాటు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకునే సందర్భంగానూ నిలిచింది. ఈ సందర్భంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని షర్మిల గుర్తుచేసుకున్నారు. ప్రజాభవన్ గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నివసించిన భవనం కావడంతో షర్మిల అక్కడి పరిసరాలను కలియతిరిగి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తన తండ్రితో కలిసి గడిపిన సందర్భాలను గుర్తుచేసుకుంటూ భవనంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఆ ప్రదేశంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ఆమె, అక్కడి వాతావరణంతో భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబానికి సంబంధించిన జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకు రావడంతో కొంతసేపు ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సమయంలో మంత్రి సీతక్క ఆమెకు అండగా నిలిచి ఓదార్చారు.భవనంలో ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాన్ని చూసిన షర్మిల భావోద్వేగానికి గురయ్యారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆ చిత్రపటం వద్ద కొంతసేపు గడిపారు. షర్మిల భావోద్వేగాన్ని గమనించిన సీతక్క ఆమెను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబ జ్ఞాపకాలు, తండ్రితో గడిపిన అనుభూతులు ఈ సందర్భంగా మరోసారి గుర్తుకు వచ్చాయని సమావేశానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్నాయి. వివాహ ఆహ్వానం అందించేందుకు వచ్చిన ఈ భేటీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ముడిపడిన జ్ఞాపకాల కారణంగా ప్రత్యేకతను సంతరించుకుంది.

# డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ :** డిజిటల్ అరెస్టు పేరిట జరుగుతోన్న మోసాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సైబర్ నేరాలను డిజిటల్ దోపిడీగా అభివర్ణించింది. ఆ దోపిడీదారుల్ని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలని, సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. డిజిటల్ మోసాలకు సంబంధించి దేశవ్యాప్తంగా తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ ఒకచోటకు చేర్చాలంటూ నిందితులు వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. నిందితుల సౌలభ్యం కోసం బాధితులను ఇబ్బంది పెట్టలేమని తేల్చి చెప్పింది."మా అభిప్రాయం ప్రకారం.. డిజిటల్ అరెస్టులంటే డిజిటల్ దోపిడీనే. వీడియో కాల్స్ ద్వారా ఈ నేరాలకు పాల్పడుతున్నారు. వీరికి కఠిన శిక్షలు పడాల్సిందే. విచారణకు ముందే వారిని శిక్షించేందుకు చట్టంలో ఏదైనా అవకాశం ఉంటే దానిని ఉపయోగించాలి" అని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.కమీషన్ల కోసం నిందితులు తమ కంపెనీ బ్యాంకు ఖాతాలను మ్యూల్ అకౌంట్లు (సైబర్ నేరాల సొమ్మును దాచడానికి)గా వాడుకోవడానికి అనుమతించిన ఆరోపణలపై 12 రాష్ట్రాల్లో 30కిపైగా కేసులు నమోదయ్యాయి. ఆ కేసుల్నింటిని ఒకేచోటుకి చేర్చి విచారించాలని కోరుతూ నిందితులు నిధి భండారీ, గౌరబ్ సాహా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అత్యున్నత న్యాయస్థానం వారి అభ్యర్థనను తోసిపుచ్చింది.

# తుపాను బాధితులకు భారీ ప్యాకేజి ప్రకటించిన చంద్రబాబు..



**అమరావతి, రాజధాని వాయిస్ :** అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, నష్టపోయిన చివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబా బు భరోసా ఇచ్చారు. తుపాను అనంతర సహాయక చర్యలు, నష్టపరిహారంపై ఉన్నతాధికారు లతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుపాను బాధితుల కోసం ప్రభుత్వం భారీ ప్యాకేజీని ప్రకటిం చింది. ఇళ్లు, పంటలు, పశువులు, వ్యాపారాలు నష్టపోయిన వారికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని, వీలైనంత వేగంగా పరిహారం అందించి వారిని తిరిగి నిలబెడతా మని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ప్యాకేజీ పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని సీఎం తెలిపారు. తక్షణ సహాయం కింద తుపాను ప్రభావిత కుటుంబాలకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు.

తక్షణ సహాయం మరియు ఇళ్ల నష్టపరిహారం

తుపాను కారణంగా ఇళ్లలోకి నీరు చేరిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం.

మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం.

ప్రతి కుటుంబానికి కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ చక్కెర, కేజీ బంగాళదుంపలు ఉచితంగా పంపిణీ.

తక్షణ ఖర్చుల కోసం ఒక్కో కుటుంబానికి రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 3000 వరకు ఆర్థిక సహాయం.తుపాను కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా.

పాక్షికంగా ఇల్లు దెబ్బతింటే రూ. 10,000 ఆర్థిక సహాయం.

వ్యాపారాలు, జీవనోపాధికి చేయూత

చిన్న కిరాణా షాపులు, రెస్టారెంట్లు, సర్వీస్ షాపులకు రూ. 25,000.

చేతివృత్తుల వారికి జీవనోపాధి నష్టానికి రూ. 25,000.

తోపుడు బండ్లకు రూ. 20,000. ఎంఎస్ఎంఈ పరిశ్రమలు (రూ. 40 లక్షల టర్నోవర్ వరకు): రూ. 50,000. పరిశ్రమలు (రూ. 40 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల టర్నోవర్): రూ. 1 లక్ష.

పరిశ్రమలు (రూ. 1.5 కోట్ల టర్నోవర్ పైబడినవి): రూ. 1,50,000. దెబ్బతిన్న ద్విచక్ర వాహనానికి రూ. 3000 దెబ్బతిన్న ఆటోకు రూ. 10,000.మత్స్యకారులకు నష్టపరిహారం వలలు పాక్షికంగా దెబ్బతింటే మరమ్మతులకు రూ. 5000, రీప్లేస్‌మెంట్‌కు రూ. 10,000. మెకనైజ్డ్ కాని బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 20,000. మెకనైజ్డ్ బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 25,000. చేపల చెరువుల పునరుద్ధరణకు రూ. 18,000.పశు నష్టపరిహారంఆవు/గేదె మరణిస్తే: రూ. 50,000 దూడలకు: రూ. 25,000 గొర్రె/మేక: రూ. 7,500 కోడికి రూ. 100 (ఒక లబ్ధిదారునికి గరిష్ఠంగా రూ. 10,000). పశువుల షెడ్ దెబ్బతింటే: రూ. 5,000.వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టపరిహారం (హెక్టారుకు)రూ. 75,000: తమలపాకు రూ. 35,000: అరటి, పసుపు, యమ్, మిరప, జామ, బొప్పాయి, మామిడి, కాఫీ, యాపిల్ బేర్, సపోటా, కాజు, డ్రాగన్ ఫ్రూట్. రూ. 25,000: పత్తి, వేరుశనగ, వరి, కూరగాయలు, టమాటో, పూలు, ఉల్లి, పుచ్చ, నర్సరీ, దానిమ్మ, కొత్తిమీర. రూ. 25,000: చెరకు (మొదటి పంట)

# తుఫాన్ సహాయక చర్యలకు వాయుసేన అండ



**విజయవాడ, రాజధాని వాయిస్ :** అర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో విపత్తు సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు భారత వాయుసేన రంగంలోకి దిగింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళానికి చెందిన 23 టన్నుల సహాయక సామగ్రిని విజయవాడకు తరలించేందుకు రెండు సీ-130జే రవాణా విమానాలను వినియోగించింది. తుఫాన్ ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సహాయక సామగ్రిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశం. విపత్తు నిర్వహణలో ముందస్తు సన్నద్ధతను పెంపొందించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలకు ఆటంకాలు లేకుండా చూడటంలో ఈ రవాణా కీలకంగా నిలవనుంది.తుఫాన్ అనంతరం ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు సహాయక సామగ్రిని ముందుగానే తరలించడం ద్వారా విపత్తు నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళానికి అవసరమైన సామగ్రి విజయవాడకు చేరడంతో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలను నిర్వహించేందుకు సన్నద్ధత పెరుగుతుంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయాన్ని వేగంగా అందించేందుకు రవాణా సౌకర్యాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో భారత వాయుసేన తన రవాణా విమానా ల ద్వారా సహాయక సామగ్రిని తరలించింది.రెండు సీ-130జే విమానాల ద్వారా 23 టన్నుల సామగ్రిని తరలించడం విపత్తు సమయాల్లో వేగవంతమైన రవాణా సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది. తుఫాన్ ప్రభావంతో రహదారి రవాణా లేదా ఇతర మార్గాల్లో ఇబ్బందులు తలెత్తే పరిస్థితుల్లో విమానాల ద్వారా అవసరమైన సామగ్రిని తరలించడం ఉపయోగకరంగా ఉంటుంది. సహాయక బృందాలకు అవసరమైన వనరులను అందుబాటులో ఉంచడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం మెరుగుపడుతుంది. విపత్తు నిర్వహణలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండటం కూడా ఎంతో ముఖ్యమని ఈ చర్య తెలియజేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రభావిత ప్రాంతాలకు సహాయం అందించడం కోసం భారత వాయుసేన వివిధ విపత్తు సహా యక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతోంది. అర్నాబ్ తుఫాన్ నేపథ్యంలోనూ సహాయక సామగ్రిని విజయవాడకు తరలించడం ద్వారా జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం చేపట్టే చర్యలకు తోడ్పాటునందించింది. తుఫాన్ అనంతర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన వనరులను ముందుగానే సిద్ధం చేయడం వల్ల అత్యవసర అవసరాలకు వేగంగా స్పందించే అవకాశం ఉంటుంది. విపత్తు సమయాల్లో రవాణా, సహాయక సామగ్రి సరఫరా, వివిధ విభాగాల సమన్వయం కీలకమవుతాయి. ప్రజల ప్రాణాలను రక్షించడం, జాతీయ విపత్తు సహాయక చర్యలకు మద్దతు అందించడం పట్ల భారత వాయుసేన తన నిబద్ధతను కొనసాగిస్తోందని అధికారిక ప్రకటనలో పేర్కొంది. విజయవాడకు తరలించిన 23 టన్నుల సహాయక సామగ్రి తుఫాన్ అనంతర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను మెరుగుపరచడంలో ఉపయోగపడనుంది. విపత్తు నిర్వహ ణ సంస్థలు ముందస్తు ఏర్పాట్లను పటిష్ఠం చేసుకోవడం, అవసరమైన వనరులను అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలకు సకాలంలో సహాయం అందించవచ్చు. అర్నాబ్ తుఫాన్ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యల్లో భారత వాయుసేన అందించిన రవాణా సహకారం ప్రాధాన్యం సంతరించుకుంది.

# హర్దీప్ సింగ్ పురీని రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించిన భాజపా



**న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ :** రాజ్యసభ ఉప ఎన్నికకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీని తమ అభ్యర్థిగా భాజపా ప్రకటించింది. దీనితో ఆయన రాజకీయ భవిష్యత్తుపై గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఈ ఉప ఎన్నిక కోసం పురీ పేరును భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదించినట్లు పార్టీ పేర్కొంది. మాజీ కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ రాజీనామాతో మధ్యప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి ఈ ఎన్నిక జరగనుంది. నామినేషన్ల దాఖలుకు నవంబర్ 2 చివరి తేదీ కాగా.. 3న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు 5వరకు గడువుగా ఇచ్చారు. నవంబర్ 12న సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. అదే రోజు సాయంత్రం 5:00 గంటలకు ఓట్ల లెక్కింపు చేపడతారు.ప్రస్తుతం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పురీ గతంలో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుత రాజ్యసభ పదవీకాలం నవంబర్‌లో ముగియనుంది. అంతకుముందు, ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న రాజ్యసభ ఎన్నికల కోసం భాజపా ఎనిమిది మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. అయితే అందులో ఆయన పేరు లేకపోవడంతో మంత్రి రాజకీయ భవిష్యత్తుపై పలు ప్రశ్నలు తలెత్తాయి. తాజా ప్రకటనతో ఈ సందిగ్ధత తొలగిపోయింది.

# తుపాను దెబ్బకు విద్యుత్ లైన్లు ధ్వంసం



**ముమ్మిడివరం, రాజధాని వాయిస్** ఆర్నబ్ తుపాను ప్రభావం తో దెబ్బతిన్న విద్యుత్ లైన్లను పునరుద్ధరించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. తుపాను కారణంగా విద్యుత్ వ్యవస్థకు ఏర్పడిన నష్టాన్ని సరిచేసి, వినియోగదారులకు సురక్షితంగా విద్యుత్ సరఫరాను అందించేందుకు మరమ్మతు పనులను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ముమ్మిడివరం పట్టణంలోని 11 కేవీ విద్యుత్ మార్గం పరిధిలో దెబ్బతిన్న లైన్లను పునరుద్ధరించేందుకు సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ముమ్మిడివరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో దెబ్బతిన్న విద్యుత్ లైన్‌కు మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ సిబ్బంది అవసరమైన పనులను నిర్వహిస్తూ లైన్‌ను సురక్షిత స్థితికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్ తీగలు, ఇతర పరికరాలను పరిశీలించి మరమ్మతులు చేయడం ద్వారా సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్ వ్యవస్థలో భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పనులను నిర్వహిస్తున్నట్లు సంబంధిత సంస్థ వెల్లడించింది. తుపాను ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు కీలకంగా మారాయి. ప్రజలకు అసౌకర్యం తగ్గించేలా విద్యుత్ సిబ్బంది నిరంతరం విధుల్లో కొనసాగుతున్నారు. దెబ్బతిన్న లైన్లను పరిశీలించడం, అవసరమైన మరమ్మతులు చేపట్టడం, సరఫరాను సురక్షితంగా పునరుద్ధరించడం వంటి పనులపై దృష్టి సారిస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణలో ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేదా ఇతర సమస్యలు ఎదురైతే వినియోగదారులు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. అమలాపురం ప్రాంతానికి చెందిన విద్యుత్ సమస్యల కోసం 9490610101 నంబరుకు, కొత్తపేట ప్రాంతానికి చెందిన సమస్యల కోసం 9493178821 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సహాయం కోసం 1912 టోల్‌ఫ్రీ నంబరును సంప్రదించవచ్చని తెలిపారు. సమస్యను తెలియజేసేటప్పుడు ప్రాంతం, వీలైనంత స్పష్టమైన చిరునామా వివరాలు అందించడం ద్వారా సిబ్బంది స్పందించేందుకు సహాయపడుతుంది. ఆర్నబ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు లేదా దెబ్బతిన్న విద్యుత్ పరికరాలు కనిపిస్తే వాటికి దూరంగా ఉండాలి. వాటిని తాకడం లేదా స్వయంగా మరమ్మతు చేసేందుకు ప్రయత్నించడం ప్రమాదకరం. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలి. విద్యుత్ సరఫరాను సురక్షితంగా పునరుద్ధరించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది చేపడుతున్న పనులకు ప్రజలు సహకరించాలని సంబంధిత వర్గాలు సూచిస్తున్నాయి.

# ఎన్నికల వేళ పటిష్ఠ భద్రతా చర్యలు



**తిరుపతి, రాజధాని వాయిస్** : ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లాలో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టేందుకు పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లాలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడం, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు అప్రమత్తతను చాటడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పటిష్ఠం చేయడంపై అధికారులు దృష్టి సారించారు. జిల్లా పోలీసు అధికారి ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల బందోబస్తుకు సంబంధించి అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండటంతో పాటు, ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను ముందుగానే గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీసు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఎన్నికల సమయంలో భద్రతా వ్యవస్థ సిద్ధంగా ఉందనే సందేశాన్ని ప్రజలకు అందించారు. ఎన్నికల ప్రచారం, పోలింగ్ తదితర దశల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించడం, పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన చోట అదనపు భద్రతా ఏర్పాట్లు చేయడం వంటి అంశాలు ఎన్నికల బందోబస్తులో కీలకంగా ఉంటాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ చర్యలు చేపడుతోంది. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా పోలీసు అధికారి సూచించారు. విధుల కేటాయింపు, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకల పర్యవేక్షణ వంటి అంశాల్లో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే చర్యలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజల నుంచి అందే సమాచారాన్ని పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో తక్షణమే స్పందించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను కొనసాగిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించింది. పోలీసు ఫ్లాగ్ మార్చ్, సిబ్బందికి దిశానిర్దేశం వంటి చర్యల ద్వారా ఎన్నికల బందోబస్తును మరింత పటిష్ఠం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలు చట్టాలను, ఎన్నికల నియమాలను గౌరవించాలని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజల సహకారంతో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పోలీసు శాఖ తెలిపింది.

## కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఎస్పీ



**పల్నాడు, రాజధాని వాయిస్** : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వినుకొండ, చిలకలూరిపేట పట్టణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి, ఐపీఎస్ బుధవారం పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వినుకొండలోని నిర్మలా గర్ల్స్ హైస్కూల్, చిలకలూరిపేటలోని ఏఎంజీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, బాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాంగణ భద్రత, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పోలీసు బందోబస్తు, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర పోలీసు నిఘా కొనసాగించాలని, సీసీటీవీ పర్యవేక్షణను పటిష్టం చేయాలని ఎస్పీ సూచించారు. అనధికార వ్యక్తులు లోపలికి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది ప్రవేశ మార్గాల్లో పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట అదనపు పోలీసు బలగాలను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో నరసరావుపేట సబ్‌డివిజన్ ఏఎస్పీ ఎం. హనుమంతురావు, వినుకొండ టౌన్ సీఐ ప్రభాకర్, వినుకొండ రూరల్ సీఐ బ్రహ్మయ్య, చిలకలూరిపేట టౌన్ సీఐ రమేష్, రూరల్ సీఐ సుబ్బానాయుడు, మున్సిపల్ కమిషనర్లు హరిబాబు, శివరామ్ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఆంటోనీ రాజు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**పల్నాడు, రాజధాని వాయిస్** మాచర్ల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగిం చుకునే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ రోజున విధుల్లో ఉండే సిబ్బందికి ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో సిబ్బందికి అందుతున్న సౌకర్యాలు, ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అభివృద్ధికి కొనసాగింపే లక్ష్యం!

### ఇన్నర్ రింగ్ రోడ్డులో రావెల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం




**గుంటూరు, రాజధాని వాయిస్** :నగర కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో రావెల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు, రావిపాటి సాయి, వజ్జ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు మాట్లాడుతూ.. గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి విజయం ఏకపక్షంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వర్ష ప్రభావం ఉన్నప్పటికీ మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో భారీ మెజారిటీ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ అభ్యర్థులు మాట్లాడుతూ.. నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ.. తనను మేయర్‌గా చూడాలన్న ఆకాంక్షతో ఆదరిస్తున్న ప్రతి తెలుగుదేశం , బీజేపీ, జనసేన కుటుంబ సభ్యులకు, నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగింపుగా గుంటూరు నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. గత 11 నెలల్లో మేయర్‌గా ఉన్న సమయం లో నాని నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూ, నగర ప్రజలకు స్పష్టంగా కనిపించేలా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. ప్రజలు తనకు అందిస్తున్న ఆదరణకు రెట్టింపు స్థాయిలో పనిచేస్తూ, గుంటూరు నగర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర మాట్లాడుతూ. .కూటమికి మద్దతు తెలుపుతున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతికూల వాతావరణంలోనూ ప్రజలు సమావేశానికి హాజరై తమ ఆదరణను చాటడం సంతోషకరమన్నారు.. ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు, రావిపాటి సాయి, వజ్జ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీధి రౌడీలా వ్యవహరిస్తున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్

### - ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు




**గుంటూరు, రాజధాని వాయిస్** :పులివెందుల పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు అత్యంత హేయంగా ఉందని, ఒక మాజీ ముఖ్యమ ంత్రి మాట్లాడాల్సిన భాష కాదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరా వు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడిన మాటలు వీధి రౌడీ భాషను తలపించాయని మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ఆయన మాట్లాడుతూ.. 2019లో "ఒక్క అవకాశం" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్, ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసకర పాలనతో సర్వనాశనం చేశారు. ఆ పాలన, ఆయన వాడిన భాషను చూసే 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తోకతో పాటు కుర్చీ కూడా మడతపెట్టి ఇంటికి పంపించారు. ప్రజలు పులివెందుల ఎమ్మెల్యేగా మాత్రమే పరిమితం చేసినా ఆయనలో అహం తగ్గలేదు, తీరు మారలేదు. ఇంకా అదే విద్వేషం, అదే విధ్వంసకర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. చొక్కాలు మడిచి బజార్లోకి రండి, తిరగబడండి, రాబోయే ఎన్నికల తర్వాత జగన్ 2.0 పాలన చూపిస్తా అంటూ మాట్లాడటం ఆయన పగటి కలలకు నిదర్శనం. పూర్తిగా నైరాశ్యంలో, తీవ్ర అసహనంలో మునిగిపోయిన తమ పార్టీ కార్యకర్తలను ఏదోలా బుజ్జగించి ఉత్సాహపరచడానికే జగన్ ఈ విధమైన ప్రగల్భాలు పలుకుతున్నారు. వైయస్సార్ కొడుకుగా ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు, మళ్లీ అవకాశం ఇస్తారని అనుకోవడం జగన్ భ్రమే. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో జగన్‌కు బాగా తెలుసు. తన కంచుకోట అనుకునే రాయలసీమలోనే కాదు, తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో కూడా పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రారంభమైన జగన్ పతనం, మొన్నటి పులివెందుల జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఉప ఎన్నికలతో సంపూర్ణమైంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పులివెందులలో కూడా ఎన్డీయే ఏకపక్ష విజయం సాధించి వైఎస్సార్‌సీపీని తుడిచిపెట్టేసింది. అధికారంలో ఉన్నప్పుడు స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయనీయకుండా అరాచకాలు సృష్టించిన జగన్‌కు, ఇప్పుడు ప్రజలే సరైన గుణపాఠం చెప్పారు. సొంత గడ్డపైనే ఎన్డీయే కూటమి వన్-సైడ్ విజయం సాధిస్తుంటే, రేపు తన ఎమ్మెల్యే సీటు భవితవ్యం ఏమిటో, తన రాజకీయ ప్రస్థానం ఎటు పోతోందో జగన్ ఆలోచించుకోవాలి. అహంకారం మనుషుల పతనానికి ఎలా దారితీస్తుందో చెప్పడానికి జగన్‌మోహన్ రెడ్డే అతిపెద్ద ఉదాహరణ. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు, రౌడీ భాషను పక్కనపెట్టి వాస్తవాలను గుర్తించాలని హితవు పలికారు.

# అప్రమత్తంగా ఉండాలి



**గుంటూరు, రాజధాని వాయిస్** : అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో బుధవారం రాత్రి బీకర గాలులు వీచే అవకాశం ఉందని, అధికారులు, ప్రజల అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ చెప్పారు. ఈ మేరకు బుధవారం రాత్రి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీజిఎస్ సూచనలు మేరకు గురువారం ఉదయం వరకు బీకర గాలులు వీచే అవకాశం ఉందని, మోస్తారు వర్షాలు పడవచ్చని చెప్పారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో గురువారం ఉదయం వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రహదారులు భవనాలు శాఖ, విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుళ్లూరు మండలం కోటెల్ల వాగు వద్ద రాకపోకలను నియంత్రించుటకు సిబ్బంది ఉండాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారిని గురువారం ఉదయం వరకు కొనసాగించాలని అవసమైతే మధ్యాహ్నం వరకు కేంద్రాల్లోనే ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న ఇల్లు, పాఠశాల భవనాలను గుర్తించాలని, అందులో ఎవరు నివసించకుండా చూడాలని స్పష్టం చేశారు. గురువారం పాఠశాలలు యధావిధిగా కొనసాగుతాయని, అయితే పాఠశాల భవనాల పరిస్థితిని గమనించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్ లు యధావిధిగా కొనసాగాలని ఆదేశించారు. చెట్లు, స్తంభాలు పడిపోవడం వంటి సంఘటనలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 08632234014 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. రేయింబవళ్ళు పర్యవేక్షణకు సిబ్బందిని నియమించడం జరిగిందని చెప్పారు. మున్సిపాలిటీలు మండల కేంద్రాల్లో హోర్డింగులు, ఫ్లెక్సీలు పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల విస్తృత తనిఖీలు




**గుంటూరు, రాజధాని వాయిస్** ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్ (ఎస్ఎస్‌టీ)లు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐపీఎస్ తెలిపారు. అక్రమ నగదు, మద్యం, ఇతర ప్రలోభాల వస్తువుల రవాణాను అడ్డుకునేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రధాన రహదారులు, అంతర్‌జిల్లా సరిహద్దులు, కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్ఎస్‌టీ బృందాలు అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, నగదు, మద్యం, ఇతర ప్రలోభాల వస్తువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు చెప్పారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నప్పటికీ వాతావరణ పరిస్థితులను లెక్కచేయకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించేలా అక్రమ నగదు, మద్యం లేదా ఇతర ప్రలోభాల వస్తువులను తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో హోంమంత్రి అనిత పర్యటన



**రాయవరం.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలోని ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముమ్మరంగా పర్యటించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి ఎస్.రాయవరం మండల పరిధిలోని వరహా నది పెనుగొల్లు గ్రోయిన్‌తో పాటు రాయవరం-లింగరాజుపాలెం బ్రిడ్జిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ముందస్తు రక్షణ చర్యలపై సమీక్షించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి, తీర ప్రాంత ప్రజలు అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు మెరుగైన వసతులు కల్పించాలని, ప్రజల భద్రతకే తొలి ప్రాధాన్యమిస్తూ సహాయక చర్యలను నిరంతరం పర్య వేక్షించాలని అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కు 48గంటల ముందు మద్యం దుకాణాలు బంద్ కలెక్టర్ కృతిక శుక్ల



**నరసరావుపేట.అక్టోబరు 28రాజధాని వాయిస్ :** నవంబర్ 1 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ అమలులో భాగంగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మద్యం దుకాణాలను పోలింగ్ కు 48 గంటల ముందు నుండి బంద్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి కృతిక శుక్ల ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 1న ఎన్నికల దృష్ట్యా అక్టోబర్ 30న సాయంత్రం 5 గంటల నుండి నవంబర్ 1న సాయంత్రం 5 గంటలవరకు మద్యం విక్రయాల పై నిషేధం విధించినట్లు తెలిపారు. అదే విధంగా నవంబర్ 3 న కౌంటింగ్ దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు మద్యం విక్రయాలు జరపకూడదని పేర్కొన్నారు.

## పంట నష్టాన్ని తగ్గించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో పంట నష్టాన్ని నివారించి రైతులకు అండగా నిలిచేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కోతకు సిద్ధంగా ఉన్న, కోసిన పంటలు దెబ్బతినకుండా రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వాలని, పొలాల్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించి పంటల పునరుద్ధరణపై దృష్టి సారించాలని సూచించారు. వాతావరణం అనుకూలించిన వెంటనే అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి గ్రామాలవారీగా, రైతులవారీగా పంట నష్టాన్ని వేగంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో ప్రభుత్వ సాయం అందేలా చూడటమే అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీ, ఉద్యానవన శాఖ కమిషనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధే కూటమిని గెలిపిస్తుంది ఎమ్మెల్యే జూలకంటి

- మాచర్లలో విస్తృతంగా సాగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం



**మాచర్ల.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** కూటమి ప్రభుత్వంలో చేపట్టిన విస్తృత పట్టణాభివృద్ధే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ అభ్యర్థులకు విజయాన్ని అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 28,29, 24, 25 వార్డులలో చైర్మన్ అభ్యర్థి యెనుముల సుష్మాకేశవరెడ్డి సహా కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపాలిటీలో రూ. 260 కోట్లతో తాగునీటి అమృత్ ప్రాజెక్ట్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇన్నర్ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, అరాచకాలకు తావులేదని స్పష్టం చేశారు. ప్రత్యర్థి పార్టీల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే,



### 4,5వ వార్డుల్లో చైర్మన్ అభ్యర్థి సుష్మారెడ్డి ప్రచారం

4,5,9,10,11, 12,13,14 వార్డులలో ఎమ్మెల్యే సతీమణి శోభారాణి, తనయుడు గౌతమ్ జూలకంటి ప్రచారం నిర్వహించి కూటమి అభ్యర్థుల తరఫున ఓటర్లను మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, రాజబోయిన మధు, గుండాల శ్రీనివాస్ యాదవ్, బృంగా రమణారావు, సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, కొమెర అనంతరాములు, విరేశ్వరరావు, దొడ్డ చందు, చల్లా నాగమణి, కేతావత్ భవాని బాయ్, దాసరి అంజయ్య, జరుగుమల్లి అంకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ ఎంపీటీసీ అభ్యర్థులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కన్నా



**రాజుపాలెం.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామ స్వరాజ్యం సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాలకు అవసరమైన నిధులు, విధులు కల్పిస్తూ స్థానిక పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్నబ్ తుఫానుతో పొంగిపొర్లుతున్న కాజ్‌వేలు

**అనకాపల్లి, రాజధాని వాయిస్ :** అర్నబ్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనకాపల్లి జిల్లాలోని బుచ్చయ్యపేట మండల పరిధిలో వాగులు, కాజ్‌వేలపై వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. వడ్డాది, విజయరామరాజు పేట కాజ్‌వేలపై నుంచి వరద నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ఈ మార్గాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అనకాపల్లి ఉపవిభాగ పోలీసు అధికారి పి.వి.వి. నరసింహారావు మార్గదర్శకత్వంలో, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు పర్యవేక్షణలో బుచ్చయ్యపేట ఎస్సై మనోజ్‌కుమార్ ప్రజలకు అత్యవసర హెచ్చరికలు జారీ చేశారు.వడ్డాది, విజయరామరాజుపేట కాజ్‌వేలపై వరద నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు, లారీలు సహా ఎలాంటి వాహనాల రాకపోకలకూ అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. వరద ప్రవాహం తగ్గి, పరిస్థితులు అనుకూలించే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. కాజ్‌వేలపై నీరు తక్కువగా కనిపించినా ప్రవాహ వేగాన్ని అంచనా వేయడం సాధ్యం కాదని, ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగితే వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీసుల ఆంక్షలను ఉల్లంఘించి నదులు, వాగులు దాటేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు సూచించారు.బుచ్చయ్యపేట, వి.మాడుగుల, చోడవరం, చీడికాడ మండలాల ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వరద నీరు ప్రవహిస్తున్న రహదారులపై ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. పశువుల కాపరులు తమ పశువులను కాజ్‌వేల మీదుగా దాటించే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. మనుషుల ప్రాణాలతో పాటు మూగజీవాల భద్రత కూడా ముఖ్యమని, వరద ఉధృతిని తక్కువగా అంచనా వేసి సాహసాలకు పాల్పడితే



తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో కాజ్‌వేల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టేందుకు సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లోకి వెళ్లడం, ప్రమాదకర మార్గాల వద్ద గుమిగూడటం, హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రజల ప్రాణనష్టం నివారించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, కాజ్‌వేలపై వరద నీరు పూర్తిగా తగ్గిన తర్వాతే రాకపోకల పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అత్యవసర సహాయం అవసరమైనవారు పోలీసుల అత్యవసర సేవల నంబరు 112కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలకు సహకరించాలని అనకాపల్లి జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## లాం వంతెన వద్ద వరద ప్రవాహంపై నిఘా

**గుంటూరు, రాజధాని వాయిస్ :** అర్నాబ్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లాం వంతెన, కొండవీటి వాగు వద్ద నీటి ప్రవాహాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. వర్షాల కారణంగా వాగులు, వంకల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పరిస్థితిని నిరంతరం గమనించాలని, వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.లాం వంతెన వద్ద నీటి ప్రవాహ పరిస్థితులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అక్కడి భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. భారీ వర్షాల సమయంలో వంతెనలు, లోతట్టు ప్రాంతాల్లో నీరు వేగంగా ప్రవహించే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఉధృతి పెరిగినప్పుడు వంతెనపై రాకపోకలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదకర ప్రాంతాలను దాటేందుకు ప్రయత్నించకుండా అవసరమైన హెచ్చరికలు ఏర్పాటు చేయాలని తెలిపారు.కొండవీటి వాగు వద్ద కూడా నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఆయన, వర్షాల తీవ్రతను బట్టి పరిస్థితులు మారే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతర నిఘా కొనసాగించాలని అధికారులకు సూచించారు. వాగులు, వంకల్లో నీటి మట్టం పెరిగినప్పుడు ప్రజలు వాటిని దాటేందుకు ప్రయత్నించడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. వరద ప్రవాహం ఉన్న మార్గాల్లో ప్రయాణాలను నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైతే రాకపోకలను పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు.లాం వంతెన, కొండవీటి వాగు పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా ఒక సిబ్బందిని నియమించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. నీటి ప్రవాహంలో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్



**మాచర్ల.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** పట్టణంలోని కిడ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్కడ చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.కౌంటింగ్ హాల్‌లో అవసరమైన సౌకర్యాలు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేసినట్లు సమాచారం.

## కేంద్ర మంత్రి పెమ్మసానితో మార్కెట్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున భేటీ..



**మాచర్ల.అక్టోబర్ 26 రాజధాని వాయిస్ :**మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యాగంటి మల్లికార్జున రావు, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందజేశారు. అనంతరం మంత్రి తో ఆర్నబ్ తుఫాన్ గురించి చర్చించి నష్టపోయిన భాదితులకు కేద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. వెంటనే మంత్రి సానుకూలంగా స్పందిచారు

## వర్షంలోనూ కొనసాగిన 36వ వార్డు ఎన్నికల ప్రచారం



**మాచర్ల.అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :**పట్టణంలోని 36వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. వార్డు పరిధిలోని వినాయకుడి గుట్ట, ఆజాద్ నగర్, ఇందిరమ్మ కాలనీ, వైఎస్సార్ కాలనీల్లో అభ్యర్థి రామ తులసి నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్షం కురుస్తున్నప్పటికీ స్థానిక కార్యకర్తలతో కలిసి ఆమె పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీల ప్రజలను కలుస్తూ వార్డు అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై తన వైఖరిని తెలియజేస్తూ మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ముఖ్య కార్యకర్తలు బొంగురు, గెల్లిపోగు సామేలు, షేక్ ఖాసిం, పోలేపల్లి ఆనంద్, దాసు, పరిమళ సాయి, బాలయ్య, అబ్బాస్, నాగమణితో పాటు పెద్ద సంఖ్యలో ముస్లిం మైనారిటీ, దళిత వర్గాల మహిళలు పాల్గొన్నారు.

## 27వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి కంభంపాటి వెంకటరమణ విస్తృత ప్రచారం



**మాచర్ల. అక్టోబర్ 28 రాజధాని వాయిస్ :** పట్టణంలోని 27వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కంభంపాటి వెంకటరమణ వార్డు పరిధిలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డులోని పలు వీధుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కంభంపాటి రంజిత్, అరవింద ప్రసాద్, నరేష్, గోపవరపు సుబ్బారావు, బుజ్జి, ప్రసాద్‌లతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు. వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అభ్యర్థి స్పష్టం చేశారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com